కర్నూలు I నంద్యాల
వార్త
24 జనవరి , 2024 | బుధవారం | పేజీలు 4

# ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

**కర్నూలు, జనవరి 23, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులచే ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై వర్చువల్ విధానం ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. మంగళవారం నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన, డిఆర్ఓ మధుసూదనరావు, ఎల్డిఎమ్ రామచంద్రరావు, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్, జిల్లా ఆడిట్ అధికారి రమేష్, గనుల శాఖ అధికారి రాజశేఖర్, డిసిఓ రామాంజనేయులు, ఎన్నికల విభాగం సూపరిడెంట్ మురళి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషన్ నిపుణులు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, ప్రేరేపణ లేని ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రకటన నెల రోజుల ముందు నుంచే విస్తృత పర్యవేక్షణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అందులో భాగంగా ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా కఠినమైన నిఘా, పర్యవేక్షణ కోసం రాష్ట్రంలో వ్యయ పరిశీలకులను నియమించిందన్నారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కోసం 22కి పైగా ఏజెన్సీలు చురుకుగా పాల్గొంటున్నాయన్నారు.. నగదు,



మద్యం, మాదక ద్రవ్యాలు, విలువైన లోహాలు, ఉచిత వస్తువులు మొదలైనవి అడ్డగించబడిన/సీజ్ చేయబడిన వస్తువుల డేటా నేరుగా ఫీల్డ్ నుండి డిజిటలైజ్ చేయుట కొరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా యాప్ తీసుకొని రావడం జరిగిందన్నారు.. 2023 డిసెంబర్‌లో ముగిసిన ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్ మరియు తెలంగాణ శాసనసభలకు జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కమిషన్ ఈఎస్ఎంఎస్ యాప్ ని విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే 2024లో జరగనున్న లోక్‌సభకు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేయబోతున్నమన్నారు. యాప్ లో డేటా ఎంట్రీ ఏ విధంగా చేయాలి, స్టేట్ నోడల్ అధికారి లేదా జిల్లా నోడల్ అధికారి యాప్ ఓపెన్ చేసి వచ్చిన కేసు పైన ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే దాని మీద క్లుప్తంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వివరించారు.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ 2లో

## మురికి వాడలుగా మారిన గ్రామంలోని కాలనీలు

**- మాజీ ఎమ్మెల్యే బీవీ**



2లో

**గోనెగండ్ల జనవరి 23 ప్రభాతవార్త :** గోనెగండ్లలోని కాలనీలను మురికి వాడలుగా మార్చారంటూ వైసీపీ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.బాబు-షూరిటీ భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోనెగండ్లలోని దొనబండ, ఉప్పరవీధి,కురువ వీధి,చాకలి వీధి,కింది గేరి,అచ్చుకట్లు వీధిలలో మాజీ ఎమ్మెల్యే బీవీ పర్యటించారు.కాలనీలో నెలకున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హమీలను విస్మరించి,అర్థం పర్థం లేని సాకులతో కొందరికే సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలను మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు.రూ.10 ఇచ్చి రూ.1000 లాగేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అని సంక్షేమ ముసుగులో అభివృద్ధిని మరిచారని అన్నారు. గోనెగండ్ల గ్రామంలో నీటి కొరత ..

# పెట్రోలు, గ్యాస్.. మోసాలు..!

- సిలిండర్‌లో రెండు కేజీల గ్యాస్ మాయం
- తనిఖీలు మరిచిన తూనికలు కొలతలు శాఖ
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రతి రోజు మోసాలు






వివరాలు 2లో

ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెట్రోల్ బంకుల్లో మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒక లీటర్‌లో పది పాయింట్లు స్వాహా చేసేస్తున్నారు. అది వినియోగదారుడు తెలుసుకునే అవకాశం లేకుండా మాయ చేస్తారు.. అవసరమైతే దబాయిస్తున్నారు. ఇక పెట్రోల్ బంకులకు పోటీగా గ్యాస్ ఏజెన్సీలు కూడా మోసాలకు పాల్పడుతున్నాయి. గ్యాస్ సిలిండర్లలో రెండు కేజీలు తక్కువ గ్యాస్ ఇస్తున్నారు. సిలిండర్‌ను తూకం వేసుకొని తీసుకునే వినియోగదారుడు ఎక్కడున్నాడు అనే ధైర్యంతో ఆ మోసాలు చేస్తున్నారు. పక్కాగా సీల్ వేసి మాయ చేస్తున్నారు. ఈ మోసాలపై తనిఖీలు చేసి నివారించాల్సిన తూనికలు కొలతలు శాఖ తనిఖీలు చేయడం మరిచిపోయిందని వినియోగదారులు వ్యంగోక్తులు విసురుతున్నారు.

**కర్నూలు, ప్రభాతవార్త :**

## 'నాడు-నేడు పనులు తనిఖీచేసిన.. విజిలెన్స్ అధికారులు'

**- పలు పాఠశాలల వద్ద పనులపై అసంతృప్తి వ్యక్తంచేసిన అధికారులు**



**కొలిమిగుండ్ల, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను విజయవాడ నుండి వచ్చిన స్పెషల్ సెంట్రల్ క్వాలిటీ బృందం విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయినిపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, అబ్దులాపురం డిపి పాఠశాల, ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు బుగ్గయ్య, రాముడు, డిఇ బాలజోజప్ప తదితరులు పాఠశాలల్లో జరిగిన పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నాడు-నేడు పథకం కింద మంజూరైన నిధుల మొత్తం ఖర్చు చేసిన విధానంపై వారు ఆరాతీశారు. లు గ్రామాల పాటశాలల్లో జరిగిన పనులపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకంపై ఎమాత్రం అధికారులు నిర్లక్ష్యం వహించరాదని స్తానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విధ్యాదికార, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు

**: మైదానం పరిశీలించిన అధికారులు**



**కర్నూలు, జనవరి 23, ప్రభాతవార్త :** కర్నూలు పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల కు చేయవలసిన ఏర్పాట్లను అధికారులు పరిశీ లించారు. శుక్రవారం జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపించడానికి తీసుకోవలసిన చర్యలు , చేయవలసిన ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను పరిశీలించి చర్చించారు . ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డిఓ హరి ప్రసాద్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. నాగరాజు, డిప్యూటీ ఇంజనీర్ రవిచంద్ర, డి.ఆర్ డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష , సమాచార శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దివాకర్ రావు మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రామ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు...

# తెదేపా అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం ..

- సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాలు మెరుగు
- కొలిమిగుండ్లలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**కొలిమిగుండ్ల, జనవరి 23, ప్రభాతవార్త** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండలంలోని మనుమంతుగుండం, బి.ఉప్పలూరు, బి.తాడిపత్రి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నేతలు నంద్యాల రామేశ్వరరెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, మూలే రామేశ్వరరెడ్డి, సీనియర నేత ఐవి పక్కీరారెడ్డి, అంబటి జయలక్ష్మిరెడ్డి, తోట శివారెడ్డి, కామిని క్రిష్ణరంగారెడ్డి తదితరులతో కలిసి అయా గ్రామాల్లోని ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ అదికారం చేపడితే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పేద ప్రజల జీవితాలు మెరుగు పడుతాయని మాజీ ఎమ్మెల్యే బీసీ పెర్కొన్నారు. గ్రామాల్లో మహిళల ఆర్ధిక ప్రగతి కోసం పొదుపు సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేసింది టిడిపి అధినేత చంద్రబాబేనని బీసీ పెర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేశారని బీసీ జనార్ధనరెడ్డి ఆరోపించారు. జాబ్ క్యాలండరు



పేరుతో యువతను మోసం చేశారని విమర్శి ంచారు. హనుమంతుగుండం, బి.ఉప్పలూరు, బి.తాడిపత్రి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ మాయాంలో జరగిన అభివృద్ధి తప్ప గత నాలుగున్నరేళ్లలో ఎటువంటి అభివృద్ధి చెందలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేవం పార్టీ నాయకులు గొల్ల రాజగోపాల్, వసీబ్, పెద్దిరాజు, లక్ష్మయ్య, పొట్టిపాటి రామ్మోహన్, పెద్దిరాజు, కుమ్మరి శివయ్య, రామానాయుడు, నాగేంద్ర, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న..

# ప్లాస్టిక్ ముప్పు..!

- నిషేధం మాట సరే..చర్యలు ఎక్కడ.?
- యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం
- కాగితాలకే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం

"ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. చిన్నపాటి సరుకులు కొనుగోలు చేసేందుకు సైతం క్లాత్ సంచిని కొనుగోలు దారులు వినియోగించుకోకపోవడంతో ప్లాస్టిక్ కవర్ల వాడకం పెరిగిపోయింది. పర్యావర్ణం పరిరక్షణ నిమిత్తం గతంలో 40 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం కలిగిన ప్లాస్టిక్ సంచులను నిషేధించారు. అయితే ఇటీవల కాలంలో ప్లాస్టిక్ సంచుల విక్రయాలపై అధికారులు నిర్లక్షయం వహించడంతో మరలా వీటి వినియోగం విపరీతంగా పెరిగి పోయింది. దీంతో డ్రైయిన్లు, రోడ్లు, చెత్త కుప్పలపై పెద్ద సంఖ్యలో ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. దీంతో పర్యావరణం దెబ్బ తినడంతో పాటు వీటిని తిన్న పశువులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు మూగజీవాల పరిరక్షణ ప్రేమికులు, వెటర్నరీ డాక్టర్లు పేర్కొంటున్నారు."

2లో



**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 23 ప్రభాతవార్త:** ప్లాస్టిక్ భూతం ఎమ్మిగనూరు పట్టణాన్ని పట్టి పీడిస్తోంది. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలులోకి వచ్చి సంవత్సరాలు గడిచింది. అయినా మార్పు కనిపించడం లేదు. ప్లాస్టిక్ భూతాన్ని అధికారులు తరమలేక పోతున్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలు తప్పవని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నా ఎవరికీ చెవికెక్కడం లేదు. ప్రజలు సైతం ప్లాస్టిక్‌ను తెగ వాడేస్తున్నారు. అందరి నిర్లక్ష్యాన్ని ప్లాస్టిక్ విక్రయాలు జరిపే హోల్ సేల్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. చూసి చూడనట్లు ఉండే అధికారులకు భారీగానే ముడుపులు అందుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

**- ముంచుకొస్తున్న ముప్పు..**

ప్లాస్టిక్ వాడకం వల్ల భూతాపం పెరుగుతుందని పలు అధ్యయనాలు.. నిగ్గుతేల్చాయి. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లోని ఆహార...

# వైయస్ఆర్ అసరా కింద 2,53,077 మహిళా లబ్దిదారులకు రూ.167.41 కోట్ల జమ

**- ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**

**నంద్యాల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలోని వైయస్ ఆసరా నాల్గవ విడత పథకం కింద డిఆర్‌డిఏ మెప్మా పరిధిలోని 26,012 స్వయం సంఘాలకు చెందిన 2,53,077 మంది మహిళా లబ్దిదారులకు రూ.167.41 కోట్లు జమచేశామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర మ్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. వైయస్ఆర్ ఆసరా నాల్గవ విడత నగదు జమద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో రూ.6,394.83 కోట్ల ఆర్థిక సాయాని న్ని మంగళవారం అనంతపురం జిల్లా ఉరువకొండ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన రెడ్డి ప్రారంభిస్తున్న ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హబిబుల్లా, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, రాష్ట్ర బెస్తసంక్షేమసంఘ డైరెక్టరు చంద్ర శేఖర్, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, పొదుపు సంఘాల మహిళా సభ్యులు తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా నాల్గవ విడత పథకం కింద జిల్లాలోని డిఆర్‌డిఏ మెప్మాపరిధిలోని 26,012 స్వయం సహాయ సంఘాలకు రూ,167.41 కోట్లు జమచేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3046 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ.20.90 కోట్లు, బనాగాన పల్లెలో 4.289 పొదుపు సంఘాలకు రూ.28.37 కోట్లు, డోన్‌లో 3,031 సంఘాలకు రూ.17.82 కోట్లు,



నందికోట్కూరులో 4077 పొదుపు సంఘాలకు రూ.27.31 కోట్లు, నంద్యాలలో 2001 పొదుపు సంఘాలకు రూ.13.95 కోట్లు, పాణ్యంలో 1347 పొదుపు సంఘాలకు రూ.64.01 కోట్లు, శ్రీశైలంలో 3226 పొదుపు సంఘాలకు రూ.21.46 కోట్లు వెరసి మొత్తం 21.017 సంఘాలకు చెందిన 2,09,707 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.136.61 కోట్లు నేరుగా జమచేయడం జరిగిందన్నారు. మైనార్టీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు మాట్లాడుతూ రాష్ట్ర మహిళల ఆర్థికస్వాలంబనే ప్రధాన లక్ష్యంతో మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రభుత ్వం కృషిచేస్తుందన్నారు.అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టరు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా స్వయం సహాయ సంఘాల మహిళలకు చెక్కును అందజేశారు.

## పంచాయతీరాజ్ ఏఈపై

# పురుషోత్తంరెడ్డి ఫైర్..!

- బిల్లులు పెట్టకుండా వేధిస్తున్నారంటూ సభ్యులు నిలదీత
- ఇష్టముంటే పనిచేయాలి..లేదంటే వెళ్ళిపోవాలి
- వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి
- అనధికార వ్యక్తులు సభలోకి ఎంట్రీపై టిడిపి సభ్యుల అభ్యంతరం
- ఎంఇపిడిఓ తీరుపై ఎంపిపి ఆగ్రహం
- వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

2లో



**పెద్దకడబూరు,జనవరి 23,ప్రభాతవార్త:** పెద్దకడబూరు మండల సర వ్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన ఎంపిడిఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం నందు జరిగింది.సభ ప్రారంభం నుండి చివరివరకు అధికార ప్రతిపక్ష సభ్యుల అరుపుల మధ ్య వాడివేడిగా రసవత్తరంగాజరిగింది. పిఆర్ఏఈ మల్లయ్య మాట్లాడుతుండగా కల్లుకుంట సర్పంచ్

## గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య



**ఆదోనిలీగల్, జనవరి23, ప్రభాతవార్త;** ఆదోని-నగరూరు రైలే ్వస్టేషన్‌ల మధ్య మంగళవారం ఉదయం 5;50 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి పడి ఆత్మహత్య చేసుకున్నాడని రైలే ్వ ఎస్ఐ గోపాల్ తెలిపారు. సదరు వ్యక్తి వయస్సు 45-50 యేళ్ల మధ్య ఉండొచ్చని, గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని తీవ్రమైన రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడన్ననరు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రావాలని సూచించారు.

## బాబు ఎన్ని కుయుక్తులు పన్నిన జగన్‌మోహన్‌రెడ్డే తిరిగి సి.యం.

**- శాపప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి**

**నందికొట్కూరు,జనవరి 23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎన్నికుట్రలు కుయుక్తులు పన్నిన రేపు జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తిరిగి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఏపి శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో 67 మంది పేద రైతులకు అసైన్డ్ భూమి పట్టాలను ఆయన పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద రైతుల కష్టాలు తెలుసుకొని ఎన్నో ఏళ్ళుగా గ్రామాల్లో అనుభవంలో ఉన్న భూములను సర్వే చేయించి లబ్దిదారులకు పట్టాలను ఇచ్చిన ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. చంద్రబాబు తన 9 ఏళ్ళ పాలనలో ప్రజలకు ఏమి చేశాడో చెప్పాలని, అధికారం కోసం దత్తపుత్రుడుని తిప్పడమే కాకుండా ఇప్పుడు షర్మిలను కూడ అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నాడని, టిడిపి నాయకులు పదవవుల కోసం అవినీతి డబ్బుల సంచులతో తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని, సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక సి.యం.జగన్‌మోమాన్‌రెడ్డి అని తిరిగి ఆయనను అధికారంలోకి తెచ్చేందుకు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాటం ప్రభాకర్‌రెడ్డి, ఎం.పి.పి. మురళీకపా ్ణరెడ్డి, ఎం.పి.టి.సి. మంజుల, వేదవతమ్మ, మండల పార్టీ కన్వీనర్ జి.రవియాదవ్, సొసైటి చైర్మన్లు సతీష్‌రెడ్డి,లక్ష్మికాంతారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెట్రోలు, గ్యాస్.. మోసాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన విశేషం ఏమిటంటే పెట్రోల్ బంకులు కొలత విషయంలో మోసాలు జరుగుతున్నాయని చాలామంది ప్రజలు తరచుగా చెబుతూనే ఉన్నారు. అయితే పక్కా ఆధారాలు లేక ఫిర్యాదు చేయలేకపోతున్నారు. కానీ సంబంధిత తూనికలు కొలతలు శాఖ మాత్రమే పెట్రోల్ బంకులు నీతికి నిజాయితీకి మారుపేరని చెప్పకనే చెబుతున్నాయి. అంటే ఉమ్మడి కర్నూలు జిల్లాలో తక్కువ కొలతలో పెట్రోల్ డీజిల్ అమ్ముతున్నట్లు ఈ మధ్యకాలంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు మరి. కేసులు లేవంటే ప్రతి పెట్రోల్ బంక్ నితి నిజాయితీకి మారుపేరుగా పనిచేస్తుందా..? లేక సంబంధిత అధికారులు స్వార్థ ప్రయోజనాలతో వారి తప్పులను చూసి కూడా చూడనట్లు వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయడం లేదా అనే అనుమానం కలగక మానదు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒకే రోజు ఒక పెట్రోల్ బంకులో డీజిల్ తక్కువగా రావడం... ఒక గ్యాస్ ఏజెన్సీ నుంచి సిలిండర్‌లో రెండు కిలోల గ్యాస్ తక్కువ రావడం జరిగాయి. కర్నూలు నగరంలోని మాధవనగర్ ప్రాంతంలో ఉన్న ఒక పెట్రోల్ బంకులో 42 లీటర్ల ట్యాంక్ కెపాసిటీ ఉన్న కార్‌కు 46 లీటర్ల డీజిల్ నింపి రికార్డు సృష్టించారు. అంటే తక్కువ కొలత ఉన్న ట్యాంకులో ఎక్కువ పెట్రోల్ నింపి ప్రతిభ చూపించారని కాదు పెట్రోల్ కొలతల్లో మోసం చేసి 42 లీటర్ల పట్టే పెట్రోల్ ట్యాంకులో 46 లీటర్ల పెట్రోలు పట్టించారు. ఖాసిం అనే ఒక ప్రైవేటు ఉపాధ్యాయుడు గత శనివారం తిరుపతి వెళుతూ మాధవ నగర్‌లోని పెట్రోల్ బంకులో తన హుండాయ్ కారుకు ట్యాంక్ ఫుల్ చేయించుకున్నారు. పెట్రోల్ బంక్ వారు 46 లీటర్లు డీజిల్ నింపినట్లు రీడింగ్ చూపించారు. ఆ మేరకు ఆయన సదరు మొత్తాన్ని ఏటీఎం కార్డు ద్వారా చెల్లించాడు. ఆయన తిరుపతి వెళ్లే మార్గమధ్యంలో ఆయనకు ఒక అనుమానం వచ్చింది. తన కారు డీజిల్ ట్యాంక్ కెపాసిటీ 42 లీటర్లే కదా. అందునా పెట్రోల్ బంక్‌కు వెళ్లే సమయానికి ఓ 5 లీటర్ల వరకు ట్యాంక్‌లో పెట్రోల్ ఉంది కదా అనే విషయం గుర్తుకొచ్చింది. మరి 46 లీటర్ల డీజల్ ఎలా నింపారు అని అనుమానం కలిగింది. సోమవారం తిరుపతి నుంచి తిరిగి వచ్చాక ఆయన సదరు పెట్రోల్ బంక్ నిర్వాహకుల దగ్గరికి వెళ్ళాడు. వారు ఏం చేయమంటావ్..? మాకేం తెలుసు వెళ్లి తూనికలు కొలతల విభాగానికి ఫిర్యాదు చేసుకోపోండి అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. అంతేకాక వారు తూనికలు కొలతల వారిని పిలుచుకురండి మా దగ్గర ఉన్న పెట్రోల్ క్యాన్‌లో పెట్రోల్ పోసి చూపిస్తాం అని దబాయించారు. సరే ఒక లీటర్ బాటిల్‌లో పెట్రోల్ కొట్టి చూపించండి అని బాధితులు పెట్రోల్ పంపు వారిని అడిగారు. ప్లాస్టిక్ బాటిల్ లీటర్ కొలత ఉండడం లేదు. పెట్రోలు తక్కువ వస్తుందని పెట్రోల్ బంక్ నిర్వాహకులు దబాయించడం విశేషం. కావున పెట్రోలు, డీజిల్ వినియోగదారులు ప్రభుత్వ అధికారులపై ఆధారపడకుండా ఎవరి జాగ్రత్త వారు తీసుకొని పెట్రోల్ బంకులు అందించే పెట్రోల్, డీజిల్ కొలత మేరకు వస్తుందా లేదా అని సరిచూసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

డోన్ సమీపంలోని కొచ్చేరువు గ్రామంలో గ్యాస్ మోసం వెలుగులో వచ్చింది. అక్కడ ఈ గ్యాస్ మోసం రావడం ఇది రెండవసారి. గడచిన రెండు సంవత్సరాల క్రితం ఇలాంటి మోసాలే జరగడంతో ఫిర్యాదు చేయడంతో సర్దుకున్నారు. తిరిగి గ్యాస్ 2.5 కేజీల తక్కువ అందిస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి అనే వ్యక్తి భారత్ గ్యాస్ నుంచి గ్యాస్ బుక్ చేసుకున్నాడు. గ్యాస్ సిలిండర్ను తీసుకువెళ్లే సమయంలో బరువులో తేడా అనిపించి సిలిండర్ బరువు చెక్ చేశారు. ఖాళీ సిలిండర్ బరువు 15.07 కిలోలు ఉంటుంది. గ్యాస్ బరువు కలిపి 29.09 కిలోలు ఉండాల్సిన సిలిండర్ 27.08 కిలోలుగా ఉంది. ఉండాల్సిన బరువు కన్నా రెండు కిలోలు తక్కువగా ఉన్నట్లు గుర్తించాడు. ఈ విషయంపై డోన్‌లోని ఏజెన్సీ నిర్వాహకునికి ఫోన్ చేయగా తాము కరెక్ట్‌గానే పంపించామని మధ్యలో ఏం జరిగిందోనని బుకాయించాడు. చివరకు కొత్త సిలిండర్ పంపుతామని ఎవరికి చెప్పవద్దని సర్దిచెప్పాడు. సోషల్ మీడియాలో ఈ విషయాన్ని అప్లోడ్ చేయించారు. ఇక్కడ కూడా అధికారులు సదరం గ్యాస్ మోసాలపై స్పందించడం లేదనే విమర్శ వినిపిస్తోంది. వినియోగదారులకు అందాల్సిన గ్యాస్ పెట్రోలు విషయంలో మోసాలు జరుగుతున్నాయి. వాటిని నివారించాల్సిన అధికారులు స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా తూనికలు కొలతలు శాఖ సంవత్సరములో ఒకసారి వెయిట్ మిషన్లకు స్టాంపు వేసేందుకు మాత్రమే వ్యాపార సంస్థల వద్దకు వెళుతున్నాయి. తర్వాత అక్కడి మిషన్లను పరిశీలించడం కానీ, అక్కడ అందించే వస్తువుల కొలతలు తనిఖీ చేయడం గానీ చేయడం లేదు. ఈ మోసాల నివారణకు ఏం చేయాలి అనే ప్రశ్నకు సమాధానం ఎక్కడ...

వివరణ : పెట్రోల్ బంకులో డీజిల్ తక్కువ వచ్చిందన్న విషయంపై కర్నూలు తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీరామ్‌ను ప్రభాతవార్త వివరణ కోరడం జరిగింది. కర్నూలు నగరంలోని మాధవనగర్‌లో ఉన్న ఒక పెట్రోల్ బంకులు డీజిల్ తక్కువగా వచ్చిందనే విషయం తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కారు ట్యాంకు కెపాసిటీ కన్నా ఎక్కువ డీజల్ నింపామని మోసం చేస్తున్నారని ఆయనకు తెలుపగా... వాహనాలకు ట్యాంకులు తయారు చేయడంలోనే కొలతలు నిర్దిష్టంగా ఉండవని ఆయన చెప్పారు. ప్రెషర్ తట్టుకునేందుకు ట్యాంకు కెపాసిటీ కన్నా ఎక్కువ ఉంటుందన్నారు. ట్యాంకు ఫుల్ చేయించుకున్నప్పుడు అటు ఇటు కదిపితే మరి కొంచెం ఎక్కువ పడుతుందన్నారు. కావున వినియోగదారులకు ట్యాంక్ కెపాసిటీ సరిగా ఉండదని తెలియక డీజిల్ కొలతలు తక్కువ వచ్చాయని అంటారని ఆయన పెట్రోల్ బంకులకు సపోర్టుగా మాట్లాడారు. కానీ విషయం స్పష్టంగా వివరించగా తమకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఒకసారి తాము తూకాలు కొలతలకు సంబంధించి మిషన్లకు స్టాంపు వేస్తామని ఆయన వివరించారు. స్టాంప్ కాకుండా సాధారణ తనిఖీలు ఏమైనా చేస్తారా అని అడగగా.. స్పష్టంగా చేస్తాము అని చెప్పలేదు కానీ అప్పుడప్పుడు చేస్తుంటామని చెప్పారు. ఈ మధ్యకాలంలో పెట్రోల్ బంకులపై ఏవైనా కేసులు నమోదు చేశారా అని అడగగా కొలతలు తక్కువగా రావడంపై కేసులు నమోదు చేయలేదని అన్నారు. ఎంత కాలం నుంచి నమోదు చేయలేదని విషయానికి రికార్డులు పరిశీలించి చెబుతామన్నారు. ఇక గ్యాస్ తక్కువగా రావడంపై ఆయన డోన్ ప్రాంతం నంద్యాల జిల్లాకు వస్తుందని ఆయన సమాధానం చెప్పారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మాధవరం(మంత్రాలయం), జనవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చె ందిన మాజీ కెడిసిసి ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు, నియోజకవర్గ టిడిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో మాజీమంత్రి, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రాఘవేంద్రరెడ్డి స్వగృహంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. భవిష్యత్‌లో లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. లోకేష్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయుష ్షు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. అనంతరం మంత్రాలయంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచితంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు రాకేష్‌రెడ్డి, లక్ష్మణ్ణ, ఆలంభాష, అంజి, రచ్చుమర్రి శివ, వీరేష్, సింగరాజనహళ్ళి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిద్దాం




**నంద్యాల విద్య, జనవరి 23, ప్రభాతవార్త:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ అశయాలను కొనసాగించాలని సా ్వతంత్ర్య పోరాటంలో సాయుద పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మిన ఏకైక వ్యక్తి అని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి డైరెక్టర్ జి హేమంత్‌రెడ్డిలు పేర్కొన్నారు. కళాశాల నందు మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర ్భంగా ప్రత ్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరు అహింసావాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మిపోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుద పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొట్టవచ్చని నమ్మి అది అచరణలో పెట్టిన వారు. ఇతని మరణం ఇప్పటికి ఒక రహస్యంగా మిగిలిపోయిందన్నారు. యుద్ధం ప్రారంభం కాగానే ఆతను ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేశారన్నారు. జపాన్ సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారతజాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాన్ ప్రభుత్వం అందించిన సైనిక, దౌత్యసహకారంతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్‌లో ఏర్పాటు చేశారన్నారు. నేతాజీ దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**కర్నూలు విద్య, జనవరి 23, ప్రభాతవార్త:** స్థానిక సిల్వర్ జూబ్లి కళాశాలలో మంగళవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వివి సుబ్రమణ్యం కుమార్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్వాతంత్ర్య సమరంలో నిర్వహించిన పాత్రను అతని ఘనతను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ బి ఆర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నేతాజీ విదేశాల నుండి స్వాతంత్ర్య ఉద్యమాన్ని కొనసాగించి భారతీయులలో గొప్ప స్ఫూర్తిని నింపారన్నారు. ఈకార్యక్రమంలో డా.నాగన్న, డా.యల్లా కృష్ణా, చంద్రశేఖర్, డా.వెంకటన్న, డా.రాఘవేందర్, డా.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ మిషనరీల సేవలు చిరస్మరణీయం




**నంద్యాల క్రైం, జనవరి 23, ప్రభాతవార్త:** 20 సంవత ్సరాల నుండి అస్ట్రేయా దేశం నుండి భారతదేశానికి వచ్చి వారి సేవలను క్రైస్తవ మిషనరీల ద్వారా పేద ప్రజలకు అనేక కార్యక్రమాలు విద్య, వైద్యం మరెన్నో సేవలు నిర్వహించడంలో తనదైన శైలీలో గ్రహాస్టెయిన్ వారి కుటుంబం సేవలు చిరస ్మరణీయమని వైసీపీ క్రిస్టియన్‌స్టేట్ సెక్రెటరీ కార్ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలోని గిరిజన ప్రాంత ప్రజలకు మరియు అనేక పరిసర ప్రాంతాల్లో సేవలు చేస్తున్న సమయంలో మతోన్మాదుల చేతుల్లో వారు ప్రయాణిస్తున్న వాహనంలోనే పెట్రోల్‌తో కాల్చబడి దహనం చేయబడిందని నేటికి 25 సంవత ్సరాలు గడిచిన సందర ్భంగా వారి సేవలు గుర్తించుకుంటూ భవిష్యత్తులో యువత, సామాజిక సేవ చేస్తున్నవారు అందరు కలిసి గుడ్‌షెపర్డ్ సిపిఎల్ కమిటీ అధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని కేథడ్రల్‌రోడ్డు నందు పెద్దచర్చినందు గ్రహంస్టెయిన్ వారికి నివాళ్లు అర్పించడం జరిగింది. ఆయన చరి త్రస్మరించుకుంటూ గిరిజన ప్రాంత ప్రజలకు మరియు లెప్రసీవారు చేస్తున్న సేవలు వివరించడం జరిగింది. స్టెయిన్‌భార్య సతీమణి గ్లాడిస్ ఒరిస్సా ప్రాంతంలోని లక్ష్మీపురం గ్రామంలో సేవలు అందిస్తున్నారన్నారు. ఈసేవలు అందిస్తున్నందుకు ఒరిస్సా ప్రభుత్వం గ్లాడిస్‌కు పద్మశ్రీ, మదర్‌థెరిసా మెమోరియల్ బహుమతిని ప్రధానం చేశారని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటిసమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేయాలని క్రైస్తవులు సంఘ పెద్దలు గుడ్‌షెపర్డ్ సిపిఎల్‌కమిటీ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో రెవ.ఎస్ ప్రభాకర్, డా.ఎంఎస్ మనోజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఆ బ్రహం, కళ్యాణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి... డీఎస్పీ శ్రీనివాసరావు

### : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతం



**ఆత్మకూరు జనవరి 23 ప్రభాతవార్త :** ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయంలో గాయపడిన వారికి రక్తం అందకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన కళ్ళముందే చూసి ఉంటామని ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియాలు అన్నారు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాల మహానాడు ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు ముందుగా ముఖ్య అతిథులను ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రాయుడు. డాక్టర్ వెంకటరమణ లు గౌరవప్రదంగా ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ప్రాణం విలువ తెలిసినవారికి ప్రతి ఒక్కరూ యువత రక్తము ఇచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు నేటి సమాజంలో జరుగుతున్న వివిధ రకాల ప్రమాదాలతో ఎంతోమంది రక్తం లేక మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు అలాంటి వారి కోసం రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని వివరించారు శ్రీశైలం నియోజకవర్గం జనసేన పార్టీ ఆత్మకూరు పట్టణ యువ నాయకులు అరుణ్ కుమార్ ను డిఎస్పి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం శ్రీశైలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు ఎస్సైలు కృష్ణమూర్తి అశోక్ ప్రసాద్ వైసీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్ 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి వైసిపి నాయకులు జయకృష్ణ మాల మహానాడు నాయకులు మురహరి మల్లయ్య శీలం శేషు క్రిస్టఫర్ ఎమ్మార్పీఎస్ నాయకులు దరగయ్య బుజ్జి కర్నాటి శ్రీరాములు మరియు హాస్పటల్ సిబ్బంది హెడ్ సిస్టర్ వసంత సరోజ టీపీ సూపర్వైజర్ చెరుకు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ , స్టేట్ సర్వీలియన్స్ టీం, రాష్ట్ర /జిల్లా నోడల్ అధికారులు ఫీల్డ్ నుండి నేరుగా అడ్డగించబడిన/సీజ్ చేయబడిన వస్తువుల (నగదు/మద్యం/డ్రగ్స్/విలువైన మెటల్/ఇతర వస్తువులు) డేటాను ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ నందు ఏ విధంగా ఎంట్రీ చేయాలో క్లుప్తంగా వివరించారు.. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఎన్నికల్లో నగదు, మద్యం తదితర వస్తువుల సీజర్ కీలకమైన అంశమని, ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు.

## మురికి వాడలుగా మారిన

**(మొదటి పేజీ తరువాయి ) :** గ్రామంలోని కాలనీలు డ్రైనేజి, సిసి రోడ్లు సమస్యతో ప్రజలు బాధపడుతు, ఐదేళ్ల గడుస్తున్నా పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం అలసత్యం వహిస్తోందని అన్నారు. ముస్లిం మైనారిటీలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో పాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ముంచుకొస్తున్న.. ప్లాస్టిక్ ముప్పు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పదార్థాలు తినడం వల్ల ప్రమాదకరమైన కార్సినోజన్లు శరీరంలో చేరి క్యాన్సర్‌కు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంట్లో మిగిలిన ఆహారం, కూరగాయల వ్యర్థాలు ఈ బ్యాగుల్లో వేసి చెత్త కుండీల్లో వేస్తున్నారు. వీటిని మూగజీవాలు తిని మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ కాల్చివేయడం వల్ల అందులోని రసాయనాలు వాతావరణంలో కలిసి మానవ, జీవరాశుల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పర్యావరణ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేలా ప్రజల్లో అధికారులు చైతన్యం తీసుకురావాల్సి ఉంది. అలాగే నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో లేకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

- ఎమ్మిగనూరులో జోరుగా ప్లాస్టిక్ విక్రయాలు..!

ఎమ్మిగనూరు పట్టణంలోని శకుంతల సర్కిల్, గోనెగండ్ల రోడ్డు నందు కొంత మంది వ్యాపారస్థులు ప్లాస్టిక్ విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. ఇతర రాష్ట్రం నుండి వచ్చిన ఓ వ్యాపారి గోనెగండ్ల రోడ్డు నందు స్వగృహంలో దాదాపు లక్షలు విలువ చేసే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను నిల్వ ఉంచినట్లు సమాచారం. ఈ వ్యాపారం గత కొన్నేళ్లుగా కొనసాగిస్తున్నా సంబంధిత మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమైయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఈ ప్లాస్టిక్ వ్యాపారిపై మునిసిపల్ అధికారులు దుకాణంలో తనిఖీలు చేసి జరిమాన విధించి సాగనంపడంతో తిరిగి తన ప్లాస్టిక్ వ్యాపారిన్ని కొనసాగిస్తున్నాన్నట్లు సమాచారం. మరో ప్లాస్టిక్ వ్యాపారి ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు కిరాణ దుకాణాలకు, మాంసపు దుకాణాలకు, కూరగాయల మార్కెట్ వ్యాపారస్థులకు, ఫంక్షన్లకు నేరుగా తన ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లి సరఫరా చేస్తూ తన వ్యాపారం మూడు గ్లాసులు..ఆరు ప్లాస్ట్రిక్ కవర్లుగా వీరాజిల్లుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణ నడిబొడ్డున దుకాణం ఏర్పాటు చేసుకొని గుట్టు చప్పుడుగా ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు తేరుబజారులో నివాసం ఉండే ఓ యువకుడు ఏకంగా స్వగృహం నందు లక్షల విలువ చేసే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసలను నిల్వ చేసుకొని భహిరంగంగానే వ్యాపారం చేస్తున్నా సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్లాసిక్ విక్రయాలను అరికట్టాలంటే ముందుగా ఈ ప్లాస్టిక్ వ్యాపారులకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

- ప్లాస్టిక్ విక్రయాలు చేస్తే చర్యలు తప్పవు..గంగిరెడ్డి మునిసిపల్ కమిషనర్

పర్యావర్ణం పరిరక్షణ నిమిత్తం గతంలో 40 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం కలిగిన ప్లాస్టిక్ సంచులను నిషేధించడం జరిగింది. అయితే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ విక్రయాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవు. ప్లాస్టిక్ వ్యాపారులకు ఇప్పటికే పలు దుకాణాలు తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను అరికట్టడం జరిగింది. అధికారుల కళ్లు కప్పి ప్లాస్టిక్ విక్రయాలు చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## పంచాయతీరాజ్ ఏఈపై పురుషోత్తంరెడ్డి ఫైర్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇస్మాయిల్ జోక్యం చేసుకొని గ్రామంలో పనిచేసిన పనులకు సకాంలో బిల్లులు పెట్టకుండా ఎందుకు వేధిస్తున్నారని ఏఈని నిలదీశారు. తాను బిల్లులు పెట్టానని ఏఈ చెబుతుండగా బిల్లులు పెడితే సభ్యులు ఎందుకు నిలదీస్తారని బిల్లులు పెట్టినప్పుడు తమకు తెలియజేయాలని వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి ఫైర్ అయ్యారు. ఇష్టముంటే పనిచేయాలని లేనిపక్షంలో వెళ్ళిపోవాలన్నారు.. అప్పులుచేసి గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అభివృద్ధి పనులు చేస్తే సకాలంలో బిల్లులు పెట్టాలి ్సందిపోయి చేసిన పనులకు బిల్లులు పెట్టకుండా ఆఫీసుల చుట్టూ తిప్పడం మంచిదికాదన్నారు. కొంతమంది అధికారుల పనితీరుల వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఇకనుంచైనా పనితీరు మార్చుకోవాలన్నారు. హనుమాపురం ఎంపిటిసి, మాజీ ఎంపిపి శశిరేఖ మాట్లాడుతూ సభలోకి సభ్యులు కాకుండా అనధికార వ్యక్తులు రావడానికి ఎలా అనుమతి ఇస్తారని ఎంపిడిఓను ప్రశ్నించారు. సర్పంచ్ స్థానంలో భర్త ఈరన్న సభలో కూర్చున్నారు. ఈ విషయమై శశిరేఖ అభ్యంతరం తెలపడంతో ఆయన బయటకు వెళుతూ మీపని మీరు చేసుకోండి తమగురించి మీకెందుకంటూ వాగ్వాదానికి దిగడంతో సభలోకి ఎలాపడితే అలావచ్చేది కాదు సభ్యులతో మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. జోక్యం చేసుకున్న ఎంపిపి సభకు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పూర్తిస్థాయిలో హాజరైతేనే సమస్యలు తెలుస్తాయని చాలామంది సభకు రాలేదని సభ్యులకు సకాలంలో సమాచారం ఇచ్చివారిని రప్పించడంలో ఎంపిడిఓ పాత్ర కీలకమన్నారు. సభ్యులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. అందరి సమిష్టి కృషితో మండల అభివృద్ధికి కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్‌పిటిసి రాజేశ్వరి, వైస్ ఎంపిపి ఇర్ఫాన్. ఆర్ఐ మహేష్, ఏఓ వంప్రసాద్, ఎంఈఓ రామ్మూర్తి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంతజూటూరు సర్పంచ్‌కు ఘన సన్మానం

**బండిఆత్మకూరు, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని సంతజూటూరు సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జాయింట్ సె క్రెటరీ యలగల రామచంద్రుడును మంగళవారం విజయవాడలో ఘన సన్మానం చేశారు. ఈనెల 3వ తేది మంగళగిరిలో జరిగిన తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో సర ంచ్‌ల సంఘం సమరశంఖరావం సభను విజయవంతం కావడంలో సర్పంచ్ యలగల రామచంద్రుడు క్రియాశీలకపా త్రపోషించారు దీంతో విజయవాడలోని రామయ్య పార్కు ఎదురుగా బాలోత్సవ భవనంలో ఏపీ పంచాయిత్‌రాజ్ ఛాంబర్ వ్యవస్థాపకులు వైవిబి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వి లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి బీర్రు ప్రతాపరెడ్డి, పగిడాల రమేష్, రాష్ట్ర సర్పంచ్ సంఘం జాయింట్ సెక్రెటరీ యలగల రామచంద్రుడును ఘనంగా సన్మానించారు. ఈసందర ్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలకు రావాల్సిన నిధులు ప్రభుత్వం దారి మళ్లిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి సాధనకై తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.

## వైసీపీ నాయకులు అభివృద్ధిని పక్కన పెట్టి సొంత పనులు చేసుకుంటున్నారు

**కర్నూలు న్యూసిటి, జనవరి 23, ప్రభాతవార్త:** వైసీసీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగడం లేదని గ్రహించి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు 17వ వార్డు కారొ ్రేటర్ కైప పద్మాలతరెడ్డి చెప్పారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఇటీవల ఆమె వైసీపీని వీడి టిడిపిలో చేరారు. మంగళవారం నగరంలోని మౌర్యాఇన్‌లో తన అనుచరులను ఆమె తెలుగుదేశం పార్టీలో చేర్పించారు. టీజీ భరత్ వీరందరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పద్మలతారెడ్డి మాట్లాడుతూ రానున్న టిడిపి ప్రభుత్వంలోనైనా కర్నూలు అభివృద్ధిలో పాలుపంచుకుందామన్న ఉద్దేశ్యంతో ఎంతో ధైర్యంచేసి వైసీపీని వీడి టిడిపిలో చేరినట్లు స్పష్టం చేశారు. వైసీపీలోని నాయకులు కర్నూలు అభివృద్ధిని పక్కనపెట్టి వారి సొంత పనులు చేసుకుంటున్నారని చెప్పారు. ఎంతో ఒత్తిడిని తట్టుకుని వైసీపీని వీడి టిడిపిలోకి వచ్చానన్నారు. ఈప్రభుత్వంలో ప్రజలకు చిన్నచిన్న పథకాలు అందిచి ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని ఆమె అన్నారు. కర్నూలులో టీజీ భరత్ ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన విషయం అందరికి తెలుసన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిజీ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం టీజీ మాట్లాడుతూ మరికొద్దిరోజుల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. టిడిపి హయాంలో కర్నూలు ఎయిర్‌పోర్టునిర్మాణం చేయడంతో పాటు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేశామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక కర్నూలు అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో దుర్గా, లత, నరసింహా, రమణ, మదు, రాయల్ మదు, కైప రామకృష్ణారెడ్డిలు ఉన్నారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, నేతలు కెవి సుబ్బారెడ్డి, బాబ్జి, విజయ్‌కుమార్, వినోద్‌చౌదరిలు పాల్గొన్నారు.

## రూ.80లక్షల నిధులతో సీసీరోడ్డుకు భూమిపూజ

**గోనెగండ్ల జనవరి 23 ప్రభాతవార్త :** మక్కా మసీద్ నుంచి శ్రీరామ కాలనీ వారకు రూ.80లక్షల నిధులతో సీసీరోడ్డుకు మాజీ కో ఆప్షన్ సభ్యులు బందెనవాజ్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌లు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా బందెనవాజ్ మాట్లాడుతూ మక్కా మసీదు నుంచి శ్రీరామ కాలనీ వరకు సీసీరోడ్డు, అలాగే ధనబండ మసీదు నుండి కులుమాల రోడ్డు వరకు సీసీరోడ్డు వేస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే మాజీ మండల కన్వీనర్ గోవింద్ కాలనీలో సీసీరోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సీసీరోడ్డులకు వేసేందుకు గాను దాదాపు రూ.80లక్షల నిధులతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి, నీటి సమస్యలు పరిష్కరించడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వంకు దక్కుంతున్నారు. వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీ అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

**వెల్దుర్తి, జనవరి23, ప్రభాతవార్త :** తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాతెదేపా నాయకులుబొమ్మన శివశంకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడుతో పాటు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. వారు నారాలోకేష్ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాలోకేష్ పాదయాత్రతో యువతను, తెదేపా శ్రేణులను మేలుకొలిపి పార్టీ అభివృద్ధికై పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, వీరభద్రుడు, రామళ్లకోట రామక్రిష్ణ ఆచారి, మెకానిక్ నారాయణగౌడ్, చిన్నగోపాల్‌గౌడ్, మంగంపల్లి శ్రీనివాసులు, కలుగోట్ల రామక్రిష్ణ, శశి, బజారు, బాలరాజు, నరసాపురం ధనుంజయగౌడ్, సుధాకర్‌గౌడ్, రత్నాపల్లి ఆనంద్, గిరి, సూరి, రాఘవేంద్రగౌడ్, మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి



**ఆత్మకూరు, జనవరి 23, ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న ఉపాధ్యాయుల ఆర్థికబకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కమతం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ ఉమర్, రాష్ట్ర కౌన్సిలర్ డి కృష్ణుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎపీటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు తమ భవిష్యత్తు అవసరాల కోసం భవిష్యనిధి నగదును (పిఎఫ్), ఏపిజిఎల్ఐ నగదును ప్రభుత్వం తన అవసరాల కోసం వాడుకోవడం దుర్మార్గమైన విధానమని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం అప్లయి చేసుకున్న ప్రావిడెంట్ ఫండ్ లోన్లు గతవారం రోజుల కింద అతికొద్దిమంది ఉపాధ్యాయులకు వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యాయని మిగతావారికి కూడ తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత 1వ తేదిన జీతలు చెల్లించిన దాఖలాలు లేవని ప్రతినెల జీతాలు అలస్యం కావడంతో బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు గృహనిర్మాణ రుణాల కంతులు సకాలంలో చెలి ంచకపోవడం వల్ల బ్యాంకు వారు అపరాద రుసుం వసూలు చేస్తున్నారని సిబిల్‌స్కోర్ తగ్గిపోతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని, నెల మొదటి తారిఖున వేతనాలు చెల్లించేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీనియర్ నాయకులు టి అబ్దుల్ వహీద్, జిల్లా కౌన్సిలర్లు జక్కం దాసు, ఎం రామాంజనేయులు, పెరుమాళ ్ళ దాసు, ఎన్ రాంప్రసాద్, జల్లి అజయ్‌కుమార్, కె వెంకటాద్రినాయుడు, జాల రామమూర్తి, ఆత్మకూరు, కొత్తపల్లె, పాములపాడు మండలశాఖ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు టికె సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దిక్సూచి నారా లోకేష్...

### - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్. ప్రసాద్



**నంద్యాల టెక్కె, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పనలో, సంక్షేమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిక్సూచిగా మారనున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్.ప్రసాద్ అన్నారు. మంగళవారం నంద్యాలలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి ఏవీఆర్.ప్రసాద్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవీఆర్.ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో యువతకు తీరని అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సంక్షేమానికి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదం చేసిందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వాకా శివశంకర్ యాదవ్, నాయకులు అజ్మీర్, తిమ్మయ్య, లయన్స్‌క్లబ్ సేవా ప్రగతి ప్రతినిధి పెసల శ్రీకాంత్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది



**నందికొట్కూరుటౌన్, జనవరి 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన పాదయాత్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని ఆ పార్టీ ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకుడు మాండ్ర సురేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయం కోసం నారా లోకేష్ అలుపెరగని పోరాటం చేస్తున్నారని, నియోజకవర్గ స్థాయిలో టిడిపి నాయకులు కూడా చేయి చేయి కలిపి టిడిపి విజయం కోసం పని చేయాలని కోరారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరీశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, జాకీర్ హుసేన్, ముర్తుజావలి, మద్దిలేటి, షకీల్ అహ్మద్, లక్ష్మీకాంతారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చిన్న వెంకటస్వామి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రాలు



**నందికొట్కూరు, జనవరి 23ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతు 42 రోజులుగా సమ్మెలోకి వెళ్ళిన అంగన్వాడీ సిబ్బంది మంగళవారం విధులలో హాజర య్యారు. నందికొట్కూరు ప్రాజెక్టు పరిధిలోని 281 అంగన్వాడీ కేంద్రాలు, 6 మినీ అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న 281 మంది కార్యకర్తలు, 281 మంది ఆయాలు స్తానిక ఐ.సి.డి.యస్. కార్యాలయంలో విధులకు చేరుతున్నట్లుగా అధికారులకు వ్రాతపూర్వకంగా పత్రాలను అందజేశారు. దీంతో 42 రోజులుగా మూత పడిన అంగన్వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి.

## అందరి సమన్వయంతో..వసంత పంచమి వేడుకలను విజయవంతం చేద్దాం



**కొత్తపల్లి,జనవరి23,ప్రభాతవార్త :** అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొలను భారతిలో ఫిబ్రవరి 14 న జరిగే వసంత పంచమి వేడుకలను విజయవంతం చేద్దామని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్,ఆలయ ఈవో మోహన్ కోరారు.మంగళవారం కొలనుభారతి క్షేత్రంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ వసంత పంచమి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి కొలనుభారతి అమ్మవారు పుట్టినరోజు సందర్భంగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి, జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని భక్తులరు ఏ ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.త్రాగునీటి,శానిటేషన్, పైపులైన్లు,వీధి దీపాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆలయ ఈవో అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరి,గోకవరం పిహెచ్‌సీ విజయేంద్ర,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి.స్వరూప్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిపుతింగేశ్వర్ రెడ్డి,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ భీముడు నాయక్,విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ఎం.రాజు,రవాణా శాఖ అసిస్టెంట్ మేనేజర్ బి.కె.నాయక్,ఆర్.ఐ జహంగీర్ భాష,వీఆర్వో బాబు మియా,పంచాయతి సెక్రటరీ షేక్ అజ్మత్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్యాడ్‌లు,పెన్నులు పంపిణీ చేసిన ఎంఎల్ఏ



**తుంగభద్ర(మంత్రాలయం),జనవరి 23,,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విధ్యార్థినీ,విధ్యార్థులకు ఎంఎల్ఏ వై.బాల నాగిరెడ్డి ఎగ్జామ్స్ ప్యాడ్‌లు,పెన్నులు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పాఠశాలలో తొమ్మిది,పదవ తరగతి చదువుతున్న విధ్యార్థినీ,విధ్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు.చక్కగా చుదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంఎల్ఏ ఆకాక్షించారు.విధ్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోసిగి వైసిపి మండల కన్వీనర్ మురళిరెడ్డి,యువనాయకలు దశరథరెడ్డి,ఉమేష్‌రెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెబ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విశ్వనాథ్‌రెడ్డి

**నంద్యాల క్రైం, జనవరి 23, ప్రభాతవార్తః** నంద్యాల సెబ్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా మంగళవారం జి విశ్వనాథ్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటరాముడిని మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లాలో సెబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తు నంద్యాల సెబ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీలు జరిగాయని తెలిపారు.అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడిని పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.



# సత్వర పరిష్కారం కోసమే సచివాలయాలు ఏర్పాటు..



**పల్లెపాడు(కోసిగి), జనవరి 23, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని, సమస్యల సత్వర పరిష్కారం కోసమే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తెలిపారు.. మంగళవారం మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన, మురళీమోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముగింపు సందర్భంగా ఎంఎల్ఏ సచివాలయాన్ని సందర్శించి పాలన గురించి తెలుసుకున్నారు..అనంతరం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎవరి సిఫారసులు లేకుండానే నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేదల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాడన్నారు..ముఖ్యంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గాంధీజీ కన్న కలలను సాకారం చేసాడన్నారు.. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని ఈ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు గాంధీజీ అన్నారని గుర్తు చేసారు.. అందుకే గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కరం కావాలనే ఉద్దేశ్యంతో పరిపాలన గ్రామంలోనే కొనసాగాలని సచివాలయాలను తీసుకొచ్చాడన్నారు.. ఎప్పటికప్పుడు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడే సత్వరమే పరిష్కారం అయ్యేందుకు, గ్రామాల నుండి మండల కేంద్రాలకు ప్రజలు ప్రభుత్వ సేవల కోసం వ్యయప్రయాలు నుండి విముక్తి కలిగించేందుకు వారి చెంతకే పాలన ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధృఢ సంకల్పంతో ఈ సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని సచివాలయల పరిధిలో ఏర్పాటు చేసి ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. అయితే ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరగదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా మరో రూ.20 లక్షలు మంజూరు చేసి సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.. సచివాలయల పరిధిలో వాలంటరీలను నియమించి ఇంటింటికి తిరిగి ప్రతి ఇంట్లో నెలకున్న సమస్యలను వాలంటీరీలు ద్వారా సచివాలయాల్లో పరిష్కారం అయ్యేందుకు ఈ సచివాలయాలు ఉపయోగపడుతున్నాయన్నారు..అంతేకాక సచివాలయంలో ప్రభుత్వ శాఖలకు సంబందించి అన్ని రంగాల సిబ్బందిని నియమించి వారితో పాలన కొనసాగించడం జరుగుతోందని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, అర్లబండ వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, మండల తహశీల్దార్ రుద్రగౌడ్, నాయకులు మఠం జగదీష్‌స్వామి, మల్లికార్జునగౌడ్, చూడి బసిరెడ్డి, షౌకత్‌అలీ, దొడ్డి నరసన్న, కెయి.నరసింహులు, బుల్లి నరసింహులు, గ్రామ నాయకులు నరసయ్య, లంకారెడ్డి, కోతి నరసింహులు, రామాంజినేయులు, ఏపివో జయరామ్, మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్‌కుమార్, ఎఈ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జన్మదిన వేడుకలు



**కర్నూలు విద్య, జనవరి 23, ప్రభాతవార్తః** కరూ న్లు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫా ర్మసీ కళాశాల యందు నేతాజీ సుభా ష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యం కోసం ఎంతగానో కృషిచేశారని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి పాల్గొని ఆలయం యొక్క విశిష్టతను అలాగే రాములవారి ప్రతే ్యకతను తెలిజేశారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు




**వెలుగోడు,జనవరి 23,ప్రభాతవార్త:** స్తానిక పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ జన్మదిన వేడుక లను నాయకులు ఘనంగా నిర్వహిం చారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, పట్టణ టిడిపి అధ్యక్షులు ఖలీలుల్లాఖాన్, మోమిన్‌రసూల్, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంట నమోదు, ఈకేవైసీ వెంటనే పూర్తిచేయాలి

**– జిల్లా వ్యవసాయ అధికారి టి మోహన్‌రావు**



**ఆళ్లగడ్డ, జనవరి 23, ప్రభా తవార్తః** మండల పరిధిలోని ఆర్‌బికేలలో సిబ్బంది పంట నమోదు, వ్యవసాయ ఈకేవైసీ వెంటనే పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి టి మోహన్ రావు అదేశించారు. మంగళవారం మండల పరిధిలోని బత్తలూరు, కోట కందుకూరు, ఆర్‌బికేలను సందర్శించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బికే సిబ్బంది ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ వారు వేసిన ప్రతి పంటను ఈక్రాప్ చేయాలన్నారు. పంట నమోదు ఈక్రాప్ తెలియని రైతులకు వాటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చు రాయి తీలను వారికి తెలియజేసి రైతులను ప్రొత్సహించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్ర మంలో ఏడిఏ కే రామమోహన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు,ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసర పరికరాలు కొనేందుకు పర్చేస్ కమిటీ



**కర్నూలు అర్బన్, జనవరి 23, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్‌ఓ డిలతో ఆరోగ్యశ్రీ మరియు ఈ హాస్పట ళ్ళపై సమీక్ష నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరిం టెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. పలు విభాగాల్లో ఆరోగ్యశ్రీ ప్రతివారం ఇచ్చే టార్గెట్‌లను ఇంకా ఇంప్రూమెంట్ చేయాలని అయా విభాగాల హెచ్‌ఓడిలకు తెలియజేశారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఆరోగ్యశ్రీ ఫ్రీ అథరేషన్ రిజిస్ట్రేషన్ మరియు క్లైమ్ ఫైడ్ కేసెస్ రికార్డు కాకుండా చూసుకోవాలని,ప్రతి ఒక్కకేసు మానిటరింగ్ చేయాలని సంబంధిత హెచ్‌ఓడిలకు తెలిపారు. ఆసుపత్రిలో జరగబోయే భారత గణతంత్ర దినోత ్సవ వేడుకలకు వైదు ్యలు వైద్యసిబ్బంది తప్పకుండా హాజరుకావాలన్నారు. ఆసుపత్రిలో అత్యవసర పరికరాలు కొనేందుకు పర్చేస్ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఈనెల 28న స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మరియు బన్స్‌వర్డ్ మరియు కెఎంసిలోని ఎగ్జామ్ హాల్ ప్రారంభోత ్సవ కార్యక్రమాల్లో అందరు వైద్యులు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, ఆసుపత్రి సిఎస్ఆర్‌ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్‌ఎంఓ డా.హేమనలిని, హెచ్‌ఓడిస్ డా.రామకృష్ణనాయక్, డా.రాధరాణి, డా.శ్రీనివాసులు, ఆర్‌ఎంఓ డా.వెంకటరమణ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాలనగాంజన్, డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు



**గోనెగండ్ల జనవరి 23 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయం నందు కేక్‌కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి,మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను మోసం చేశారన్నారు.వైసిపి నాలుగున్నర సంవత్స రాల పాలనలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు.2024 ఎన్నికలలో సీఎం జగన్ రెడ్డికి ఇంటికి సాగనంపేందుకు యువత సిద్దంగా ఉన్నారన్నారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్ ,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు,నూరఅహ్మద్,టౌన్ అధ్యక్షుడు టి.రమేష్‌నాయుడు,భారతం రహంతుల్లా,ఫకృద్దిన్,అడ్వకేట్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,రామాంజినేయులు,రమేష్‌ఆచారి,నాగన్న, శ్రీధర్‌నాయుడు,మిన్నల్లా,ఐరన్‌బండ బాషా,ఉట్ల రంగస్వామి,నాగరాజు,మదీనా,శ్రీనివాసులు,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

**క్రిష్ణగిరి,జనవరి23,ప్రభాతవార్త :** మండల పరిదిలోని పోతుగల్లు గ్రామంలో బోయ ముచ్చురామచంద్ర అనే వ్యక్తిపై బైరాపుర ం మధు,యంగన్న,సుధాకర్,మాధవరావు,రేమట చిన్న మాధవరావు,పెద్ద మాధవరావు అనే వ్యక్తులు సోమవారం రోజు సాయింత్రం దాడి చేశారు.బాదితుడు తెలిపిన వివరాల మేరకు బోయరామచంద్రి ప్రక్కగ్రామమైన పి.కోటకొండ గ్రామం గ్రామంలో సుబ్బారెడ్డిని పలుకరించదానికి వచ్చారు.నిందితులు అతడిని చూసి మాపైన అదికారులకు చెప్పి ఇసుక ట్రాక్టర్ ప ట్టిస్తావా అని చెప్పి మాకుమ్మడిగా దాడి చేసి గాయపరిచినట్లు బాదితుడు తెలిపారు.అతను ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## రైలులో కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిలీగల్, జనవరి23, ప్రభాతవార్త;** గుంతకల్ రైల్వే ఎస్ఆర్‌పీ ఆదేశాల మేరకు రైళ్లల్లో తనిఖీలు చేపడుతుండగా మంగళవారం తెల్లవారుజామున 1;30 గంటలకు రైలు నంబర్ 22159 రైలులో ఆదోనికి చెందిన బోయ నరసింహులు, బోయ రవిలు ఆరు బాక్సుల కర్ణాటక మద్యాన్ని రెండు లగేజ్ బ్యాగులలో వేసుకుని వస్తుండగా పట్టుకున్నట్లు రైల్వే ఎస్ఐ గోపాల్ తెలిపారు. ఆదోని రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం నంబర్ 1లో దిగి వెళ్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 559 కర్ణాటక ఒరిజినల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ రూ.27,950గా ఉందన్నారు. వాటిని పంచనామా ద్వారా స్వాధీనం చేసుకుని కోర్టుకు సమర్పించామన్నారు. ఈ దాడుల్లో రైల్వే ఎస్ఐ లక్ష్మణ్, హెచ్‌సీ సాయిసర్వేశ్వర్, పోలీసు కానిస్టేబుళ్లు గాదిలింగ, ఎహసేని, పెద్దయ్య, మహీంద్ర, భాస్కర్, మహిళా సిబ్బంది నాగరత్న, శైలజ పాల్గొన్నసనరు.

## నెహ్రూనగర్‌లో జాతీయ టిడిపి ప్రధానకార్యదర్శి నారాలోకేష్ పుట్టినరోజు వేడుకలు



**పగిడ్యాల,జనవరి 23,ప్రభాతవార్త :** నెహ్రూనగర్‌లో జాతీయ టిడిపి ప్రధానకారయదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు మండల టిడిపి యూత్ అధ్యక్షుడు రవిచౌదదరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కేక్‌కట్ చేసి అందరికీఅందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు హేమసుందరరాజు, శివకుమార్,పాలమర్రి నాగరాజు, వెంకటస్వామిగౌడు, నరసింహా,రంగస్వామి, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ రవి, గోవిందు, నారాయణ, బండార పెద్ద మద్దిలేటి, రంగస్వామి తదితరులు పాల్గొనా న్నరు.

**ADONI MUNCIPALITY**
e-Procurement Short Tender Notice
Roc.No.33/2023-24-E1 Dated : 22-01-2024
Invites Tender Notice under **GGMP Funds and General Funds**
Down loading Strat date and Time : 23-01-2024 @ 5.00 P.M.
Down loading End date and Time : 27-01-2024@ 3.00 PM
For Futher details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in. or Cell No. 9849906650
- **G. RAGHUNATHA REDDY**, Commissioner Adoni Muncipality

